# రంగబాబు సర్కిల్లో ఆక్రమణలు తొలగింపు!

బ్రతికేదెలా అంటున్న బాధితులు

**పలమనేరు జూలై 08,(పెన్ పవర్):**పలమనేరు పట్టణంలో నిత్యంరద్దీగా ఉండే రంగబ బెంగళూరు తిరుపతి జాతీయ రహదారి రంగబాబు సర్కిల్ నందు ప్రజలకు ఆటంకంగా ఉన్న అక్రమన దుకాణాలను మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి ఆదేశాలు మేరకు పారిశుద్ధ్య కార్మికులు తొలగించారు.గతంలో ఇదే ప్రదేశంలో బస్సు షెల్టర్ ఉండేదని,అలాగే ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల శిలాఫలకం కూడా ఉండేదని కాగా అక్రమార్కులు రాత్రికి రాత్రే వాటిని ధ్వంసం చేసి ఇలా దుకాణాలు ఏర్పాటు చేసుకోవడం వలనే ప్రభుత్వ అధికారులు తొలగించాలసి వచ్చిందని పలువురు తెలిపారు.కాగా ఆక్రమణ దారులు మాట్లాడుతూ.. కొన్ని సంవత్సరాలుగా ఇక్కడ కొబ్బరికాయల దుకాణం పెట్టుకొని జీవనాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు.తమకు ప్రత్యామ్నాయ



మార్గాలను చూపకుండా ఇప్పుడు ఉన్న పళంగా తొలగించాలంటే ,ఎలా బతకాలని భాదితులు వాపోతున్నారు.

పెన్ పవర్
రాయలసీమ
తిరుపతి । చిత్తూరు । అన్నమయ్య । వై.ఎస్.ఆర్ కడప । నంద్యాల । కర్నూలు । అనంతపురం



## ఎంపీ,ఎమ్మెల్యేలను సత్కరించిన పలమనేరు ప్రెస్ క్లబ్ మీడియా ప్రతినిధులు

**పలమనేరు జూలై 08,(పెన్ పవర్):**పలమనేరు పర్యటనకు వచ్చిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, పలమనేరు ఎమ్మెల్యే, మాజీమంత్రి ఎన్.అమరనాథరెడ్డిని ఆంధ్ర ప్రదేశ్ మీడియా ఫెడరేషన్ చిత్తూరు జిల్లా విభాగం మరియు పలమనేరు ప్రెస్ క్లబ్ మీడియా ప్రతినిధులు కలిశారు. ఈసందర్భంగా మీడియా ప్రతినిధులు ఎంపీ,ఎమ్మెల్యేలను దుశ్శాలువాలుతో సత్కరించి,జ్ఞాపికలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మీడియా ప్రతినిధులు ఏరుగుత్తి బాలాజీ యాదవ్,రెడ్డి ప్రసాద్, ధనుంజయ్,అనిల్, సోమశేఖర్ ఉగ్రాణం, పూల మోహన్, మాధవ్,శ్రీనివాసులు, ప్రకాష్,వెంకటేష్(వెంకీ) తదితరులు పాల్గొన్నారు.

# క్రెడిట్ కార్డ్ మోసాలపై అప్రమత్తంగా ఉండండి

–జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి

**పెన్ పవర్, నంద్యాల,జులై 08:**మీకు క్రెడిట్ కార్డ్ ఉందా! మీకు క్రెడిట్ కార్డ్ విషయమై ఎవరైనా ఫోన్ చేస్తున్నారా? అయితే మీరు సైబర్ క్రైమ్ నేరగాళ్ల బారిన పడే అవకాశం ఉంది , జాగ్రత్త వహించండి. క్రెడిట్ కార్డ్ ఆధారంగా చేసుకొని సైబర్ నేరగాళ్ళు కొత్త తరహా మోసంతో ప్రజల సొమ్మును కొల్లగట్టడం మొదలు పెట్టారు. ఈ తరహా మోసంలో సైబర్ నేరగాళ్లు మొదట మిమ్మల్ని తాము బ్యాంక్ వారమని ఫోన్ కాల్ ద్వారా సంప్రదిస్తారు. మీకు ఇన్సూరెన్స్ యాడ్ చేశారని, ప్రతి నెలా మీ అకౌంటు నుండి ఈ ఎమ్ ఐ కట్ అవుతుంది అని చెప్తారు మరియు మీరు ఇన్సూరెన్స్ చేయకపోతే, దానిని డి యాక్టివేట్ చేయాలని చెబుతారు. అప్పుడు మనం ఇన్సూరెన్స్ ని డి యాక్టివేట్ చేయటానికి సైబర్ నేరగాళు ్ళ చెప్పిన విదముగా చేస్తే డి యాక్టివేట్ చేస్తామని నమ్మిస్తారు. అటు పిమ్మట మీకు ఒక ఏ పికే ఫైల్ ని పంపిస్తారు, దానిని ఓపెన్ చేసి క్రెడిట్ కార్డు వివరాలను నమోదు చేయమని చెప్తారు మరియు మీ యొక్క క్రెడిట్ కార్డ్ వివరాలను అడుగుతారు. మీరు సైబర్ నేరగాళ్ల మాటలను నమ్మి మీరు %ఖుజూ\% ఫైల్ ని ఓపెన్ చేసి మీ యొక్క క్రెడిట్ కార్డ్ వివరాలను అనగా మీ యొక్క కార్డుపై ఉన్న 16 అంకెలను, సీవీవీ మరియు ఎక్సపీరి డేట్ వివరాలు సైబర్ నేరగాళ్ళకి తెలపగానే నేరగాళ్లు వాటిని వినుయోగించుకొని వారికి అవసరం ఉన్న వస్తువులను ఆన్లైన్ ద్వారా కొనుగోలు చేస్తారు.ఇటీవల ఈ తరహా మోసంతో సైబర్ నేరగాళ్లు చాలా మందిని మోసం చేయడం జరుగుతుంది. కావున తమ యొక్క కార్డు వివరాలను ఎవ్వరికీ కూడా వెల్లడించకండి. ఏ బ్యాంక్ అధికారి కూడా మీ యొక్క కార్డు వివరాలను అడగరు.

తీసుకోవాలసిన జాగ్రత్తలు :

మీ యొక్క క్రెడిట్/ డెబిట్ కార్డు యొక్క వివరాలను ఎవ్వరికీ కూడా వెల్లడించకండి. మీకు వచ్చిన ఓటిపి లను ఎవరికి చెప్పకండి.

మీకు ఏ బ్యాంక్ వారు ఫోన్ చేసి మీ యొక్క వ్యక్తిగత వివరాలు అడిగినా చెప్పకండి. మీకు గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి మీ యొక్క వ్యక్తిగత వివరాలు అడిగితే వెంటనే మీ దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ ను సంప్రదించండి. మీరు ఎటువంటి ఏపీకే ఫైల్ ను ఓపెన్ చేయకండి.



# విద్యార్ధినిని చితకబాదిన చాపిరేవుల ఎంపీపీ స్కూల్ టీచర్ ప్రమీల ను సస్పెండ్ చేయాలి

**పెన్ పవర్, నంద్యాల, జులై 08**

విద్యార్థినిని చితకబాదిన చాపిరేవుల ఎంపీపీ స్కూల్ టీచర్ ప్రమీల ను సస్పెండ్ చేయాలని సోమవారం స్పందన కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి సుధాకర్ రెడ్డి కి వినతిపత్రం అందజేసిన డెమోక్రటిక్ విద్యార్థి యువజన సంఘం,రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్



5వ తరగతి విద్యార్థినిని కర్రతో విచక్షణారహితంగా కొట్టి , వీపుపై పిడిగుద్దులు కురిపించిన ఉపాధ్యాయురాలు

నంద్యాల జిల్లా చాపిరేవుల గ్రామం నందు గల ఎంపీపీ మోడల్ ఎలిమెంటరీ స్కూల్ లో విద్యార్థినిని చితకబాదిన ఉపాధ్యాయురాలు ప్రమీలను సస్పెండ్ చేయాలని చెప్పి జిల్లా విద్యాశాఖ అధికారి సుధాకర్ రెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డెమోక్రటిక్ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్. రియాజ్,రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రామినేని రాజనాయుడు ప్రజా సంఘాల వేదిక జిల్లా నాయకులు దేవ దత్తు,విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి పి.దివాకర్ మాట్లాడుతూ చాపిరేవుల గ్రామం ఎంపీపీ స్కూల్ నందు 5 వ తరగతి చదివే విద్యార్థిని గత శుక్రవారం మధ్యాహ్నం చిన్న అల్లరి చేసినందన్న నెపంతో విచక్షణ కోల్పోయిన ఉపాధ్యాయిని విద్యార్థినిని వాతలు వచ్చే విధంగా (తొడలపై , చేతులపైకర్రతో కొడుతూ,వీపుపై పిడిగుద్దులులతో) కొట్టి క్రూరంగా ప్రవర్తించిన ఉపాధ్యాయురాలు ప్రమీలను సస్పెండ్ చేయాలని అదేవిధంగా ఆ ఉపాధ్యాయురాలికి వత్తాసు పలుకుతూ విద్యార్థినికి టేబుల్ తగిలిందని,టీచర్ ప్రమీల గారిది అస్సలు తప్పులేదని, టీచర్ బెత్తానికి ఆ విద్యార్థినినే బయపడి కిందపడి కుర్చీలు తగిలి దెబ్బలు తగిలించుకుందని ఉపాధ్యాయరాలు ప్రమిలకు వత్తాసు పలుకుతున్న చాపిరేవుల ఎంపీపీ స్కూల్ హెచ్ఎం మహాలక్ష్మి పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.జిల్లా విద్యా శాఖ అధికారులు విద్యార్థినిని చితకబాదిన టీచర్ ప్రమిలపై మరియు టీచర్ కు వత్తాసు పలుకుతున్న హెచ్ఎం మహాలక్ష్మి పై చర్యలు తీసుకోకపోతే విద్యార్థులతో కలుపుకుని స్కూల్ ఎదుట ఆందోళనకు దిగుతామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో





# నంద్యాల జిల్లా కలెక్టర్ ను కలిసిన రెడ్ క్రాస్ ప్రతినిధులు

**పెన్ పవర్,నంద్యాల,జులై 08:**నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి ని సోమవారం సాయంత్రం రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ నాయకులు కలిశారు. సొసైటీ చైర్మన్ దస్తగిరి పర్ల, వైస్ చైర్మన్ మారుతి కుమార్, డిస్టిక్ కోపరేటివ్ అధికారి, రెడ్ క్రాస్ జిల్లా జనరల్ సెక్రెటరి వెంకటసుబ్బయ్య, ట్రెజరర్ నాగేశ్వరరావు, కమిటీ సభ్యులు ఉస్మాన్ భాష, చైతన్య, మద్దిలేటి డిఎఫ్ఓ నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటీని అభివృద్ధి చేసేందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని, జిల్లాలో రెడ్ క్రాస్ సొసైటీ విస్తృతంగా సేవలు అందించాలని ఆమె పేర్కొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ని శాలువా, బొకే, మెమొంటుతో సొసైటీ నాయకులు ఘనంగా సత్కరించారు.

# పేద, మధ్యతరగతి ప్రజల కోసమే ఉచితంగా ఇసుక అందిస్తున్నాం- మంత్రి ఎన్ఎండి ఫరూక్




**పెన్ పవర్,నంద్యాల,జులై 08:**ఏపీలో ఉచిత ఇసుక విధానం అమలు లో భాగంగా నంద్యాల నియోజకవర్గంలో ఉచిత ఇసుక పథకాన్ని ప్రారంభించినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ తెలియజేశారు.

ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ సోమవారం నుంచి ఎన్నికలలో ఇచ్చిన హామీలో భాగంగా ఏపీలో ఉచిత ఇసుక విధానం అమలు జరుగుతుందని అలాగే నంద్యాల నియోజకవర్గంలో కూడా ఉచిత ఇసుక ప్రారంభించటం జరిగిందన్నారు. నిర్వహణ ఖర్చుల కోసం నామినల్ ధరలు , రవాణా, లోడింగ్ ఛార్జీలు మాత్రమే వసూలు చేస్తున్నామన్నారు . గత వైసీపీ ప్రభుత్వ విధానాలతో పేదలు, మధ్య తరగతి ప్రజలకు ఇసుక భారంగా మారిందన్నారు వాటిని మార్చుడానికి చంద్రబాబు నాయుడు రాష్ట్రవ్యాప్తంగా పేద, మధ్యతరగతి ప్రజల కోసమే ఉచితంగా ఇసుక అందిస్తున్నామన్నారు . సీనరేజీ, రవాణా ఛార్జీలు చెల్లిస్తే చాలు అన్నారు

**నెరవేరనున్న పేదల సొంతింటి కల ు ఊపందుకోనున్న నిర్మాణ రంగం**

ఏపీ ప్రభుత్వం ఉచిత ఇసుక పాలసీ తీసుకురావడం అభినందనీయమని . ఏపీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఉచిత ఇసుక విధానం వల్ల సామాన్యుల భారీ ఊరట లభించిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అన్నారు . ఎన్నికల్లో ఇచ్చిన హామీని చంద్రబాబు అధికారంలోకి వచ్చి నెల రోజుల లోపే అమలలోకి తెచ్చారన్నారు ఫ్రీ శాండ్ పాలసీ అమలు చేస్తూ జీవో నెంబర్ 43 విడుదల చేయడం బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, రాష్ట్ర ప్రగతికి బాటలు వేస్తోందన్నారు నాణ్యమైన ఇసుక ప్రజలకు అందుబాటు లో ఉంచాలన్నదే ప్రభుత్వం విధానం అన్నారు . పారదర్శకత, ముందు చూపుతో శాండ్ పాలసీని రూపొందించడం జరిగిందని ఇసుక మాఫియాతో కోట్లు కొల్లగొట్టిన జగన్ రెడ్డి ఒక్క ఇసుక కుంభకోణం ద్వారానే వేల కోట్లకు పైగా కొల్లగొట్టారన్నారు వైసీపీ నేతలే స్వయంగా ఇసుకాసురు అవతారం ఎత్తి దోచుకున్నారని. పేదలు ఇల్లు కట్టుకోవడానికి రూ.10 లక్షలు ఖర్చు అయితే అందులో ఇసుక కొనడానికే రూ. 3 లక్షలు ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి ఉండేదని గృహ నిర్మాణ శాఖకు సరఫరాల పేరుతో 98 లక్షల టన్నుల ఇసుకను జగన్ అండ్ కో మింగేశారని . వైసీపీ నేతలు మింగేసిన ఇసుకతో దాదాపు పది లక్షలకు పైగా ఇళ్లు కట్టొచ్చంటే వారి అవినీతి ఏ స్థాయిలో అవినీతి చేశారో అర్థం చేసుకోవచ్చు అన్నారు . అక్రమ ఇసుక తవ్వకాలను నిరోధిస్తూ రాష్ట్ర ప్రజల ప్రగతే ధ్యేయంగా ఈ పాలసీ రూపొందించారని. దీనిపై నిరంతరం విజిలెన్స్ పర్యవేక్షణ ఉంటుందని . ఈ ఉచిత ఇసుక పాలసీ ని నంద్యాల నియోజకవర్గం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నామన్నారు

# పెద్దకనపర్తి గ్రామ పంచాయతీ సభకు హాజరైన మండలపార్టీ అధ్యక్షులు గాలి మురళినాయుడు





**పెన్ పవర్ - తొట్టంబేడు.జూలై 08:**శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు తొట్టంబేడు మండలం పెద్ద కనపర్తి గ్రామపంచాయతీ సచివాలయ కార్యదర్శి మాధురి ఆహ్వానం మేరకు గ్రామ సభకు గ్రామస్తులందరూ సచివాలయంలో హాజరై గ్రామ సమస్యలను అధికారులు నాయకులు దృష్టికి తీసుకురావడం జరిగింది. సమస్యలను త్వరిత గతిన పరిష్కరించి న్యాయం చేయాలని గ్రామస్తులు కోరారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు మాట్లాడుతూ పెద్ద కనపర్తి పంచాయతీలో మాజీ మంత్రివర్యులు దివంగత నేత స్వర్గీయ బొజ్జల గోపాల కృష్ణారెడ్డి హయాంలో 7 కోట్ల రూపాయలతో బ్రిడ్జి నిర్మాణం, 50 లక్షలతో సిమెంట్ రోడ్లు, వాటర్ ట్యాంకులు, స్కూల్ భవనాలు, చెరువు మరమత్తులు, చిన్న కనపర్తి గ్రామానికి తారు రోడ్ నిర్మాణం చేపట్టిన గొప్ప ఘనత బొజ్జల కుటుంబం కి దక్కిందని తెలిపారు. అనంతరం పింఛన్లు, రేషన్ కార్డులు, వికలాంగులకు సదరన్ సర్టిఫికెట్లు, విద్యార్థులకు స్కూల్ సర్టిఫికెట్లు, చనిపోయిన వారికి డెత్ సర్టిఫికెట్లు, కుల ధ్రువీకరణ పత్రాలు అర్హులైన వారికి హౌసింగ్ నిర్మాణాలు, రైతులకు రెవెన్యూపరంగా సర్వేలు గ్రామంలో డ్రైనేజీ పనులు, ఆరోగ్య కేంద్రంలో రోగులకు సేవలందించాలని అధికారులకు మండల పార్టీ అధ్యక్షులు మురళి నాయుడు సూచించారు. తొట్టంబేడు మండలం అభివృద్ధికి శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి అండగా ఉంటారని అధికారులకు ఎటువంటి సహకారం కావాలన్న మండల నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు, కనపర్తి చలపతి, రఘురామయ్య, శేఖర్, బత్తెమ్మ, రమాదేవి, వెంకటరాయలు, సుబ్బాచారి, విమలమ్మ ,సుబ్రహ్మణ్యం, కస్తూరయ్య, తదితర నాయకులు , కార్యకర్తలు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీకాం జనరల్ కోర్సును కొనసాగించాలి

- పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు రఫీ

**పెన్ పవర్, నంద్యాల,జులై 08:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న విద్యార్థులు డిగ్రీ చేరుటకు డిగ్రీ ప్రవేశాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేయడం జరిగింది. ఆ నోటిఫికేషన్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీకాం జనరల్ కోర్సును ఎత్తివేస్తున్నట్టు తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఉపసంభరించుకోవాలని పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు రఫీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా రఫీ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎంతో మంది పేద మధ్యతరగతి విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలు కోసం బీకాం జనరల్ కోర్సును చాలామంది విద్యార్థులు చదవడానికి శ్రద్ధ చూపుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీకాం జనరల్ కోర్స్ తొలగిస్తున్నట్లు ప్రకటిస్తూ ప్రైవేటు డిగ్రీ కళాశాలలో బీకాం జనరల్ కోర్సును కొనసాగిస్తున్నారు. అలా చేయడంవల్ల ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ కళాశాలలో విద్యార్థులు లేక మూతపడుతున్నటువంటి పరిస్థితి ఆంధ్ర ప్రదేశ్ లో కనపడతా ఉంది. ఈనెల 10వ తేదీ నుంచి డిగ్రీ ప్రవేశాలకు కౌన్సిలింగ్ జరుగుతున్న సందర్భంగా ఇప్పటికి ఆన్లైన్లో రిజర్వేషన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీకాం జనరల్ కోర్స్ ఆప్షన్ కనిపియడం లేదు. కానీ ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో మాత్రం బీకం జనరల్ కోర్స్ సాక్ష్యం కనబడతా ఉంది.. కావున దీనిపైన తక్షణమే రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు స్పందించి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కూడా బీకాం జనరల్ కోర్సును కొనసాగించాలని కోరుచున్నాము. ఈనెల 10వ తేదీ నుంచి కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభమవుతున్న సందర్భంగా ఇప్పటిలోపు రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కూడా బీకాం జనరల్ కోసం కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పి డి ఎస్ యు ఆధ్వర్యంలో విద్యార్థులకు అండగా పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేస్తున్నాము



# గురుపౌర్ణమి పర్వదినం సందర్భంగా సాయినాథుని భక్త బృందం భిక్షాటన



**పెన్ పవర్, ఆత్మకూరు, జులై 08:**ఆత్మకూరు పట్టణములో వెలిసిన శ్రీ సాయినాథుని ఆలయం నందు వైభముగా గురుపౌర్ణమి వేడుకలు జరుపుటకు భక్త బృందం సోమవారం నుండి ఆత్మకూరు పట్టణములో విధీ వీధి తిరిగి భిక్షాటన చేయుదురు. సాయినాధుని భక్త బృందం భక్తుల ఇంటి వద్దకు వచ్చిన వారికీ వారి వారి స్థోమత ను బట్టి బాబాకు బియ్యము, కంది పప్పులు, శనగ బేడలు,బెల్లము,ధన రూపాన నగదు, భిక్షముగా సమర్పించుకుంటారు. కానీ బాబాకు "రెండు రూపాయలు అంటేనే ఇష్టం,కనుక బాబాకు అందరూ కావలి ఈ మహత్తరమైన గురుపౌర్ణమి వేడుకలు జరుపుటకు కార్యనిర్వహణ పూర్తి భాద్యత ఆత్మకూరు సాయి భక్తబృందం దే. ఈ బిక్షాటన కార్యక్రములో ముక్యమైన సాయి భక్తులు అధిక సంఖ్యలో మహిళ భక్త బృందం తో పాటు ,సూర్యనారాయణ, మారం మురళి,శ్రీనివాసులు,సోమసుందర గౌడ్, వెంకటేష్ రెడ్డి, శ్రీ హరి మెడికల్ యజమాని,తదితరులు పాల్గొన్నారు.

# అపర భగీరధుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన వైసిపి నాయకులు






**పెన్ పవర్, నంద్యాల, జులై 08:**టీడీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి రాష్ట్రంలో విగ్రహాలు, శిలాఫలకాల విధ్వంసకర విషసంస్కృతికి నాందిపలికారని, ఇది మంచి పద్ధతి కాదని ఇప్పటికైనా రాష్ట్రాభివృద్ధిపై దృష్టి సారించాలని, ఈ విధ్వంసకర విషసంస్కృతికి ఇకనైనా చరమగీతం పాడాలని మాజీ ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష, మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా హితవుపలికారు. సోమవారం దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్సార్ 75వ జయంతిని పురస్కరించుకొని స్థానిక వైఎస్సార్సీపీ కార్యాలయంలో మాజీ ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా, డా.శశికళారెడ్డి, దేశం సుధాకర్ రెడ్డి, కల్లూరి రామలింగారెడ్డి, డా.రాకేష్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ విజయ శేఖర్ రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పామ్ శవాలి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య డా.వైఎస్సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ముందుగా డా.వైఎస్సార్ నిలువెత్తు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. పట్టణంలోని డా.వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మహానేత డా.రాజశేఖరరెడ్డి ఆశయాలను సాధించేందుకు ప్రతి వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు కృషిచేయాలని, మహానేత యొక్క స్ఫూర్తిదాయకమైన జీవితం ఆదర్శం. తీసుకోవాలని కోరారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ, మాజీ ఎంపీ, మున్సిపల్ చైర్పర్సన్, డా.రాకేష్ రెడ్డి, డా. శశికళారెడ్డి, కల్లూరిరామలింగారెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు మాట్లాడుతూ.. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత దివంగత ముఖ్యమంత్రి డా.రాజశేఖరరెడ్డి రాష్ట్రంలో అందించిన ప్రజారంజకపాలన అందరికి స్ఫూర్తిదాయకం అన్నారు. వారు ప్రవేశపెట్టిన ఫీజురీయింబర్స్మెంట్, రైతులకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, 108,104 అత్యవసరసేవలు, అనేక గొప్ప సంస్కరణలకు ఆధ్యుడని కొనియాడారు. ఇటువంటి స్ఫూర్తిదాయకమైన పాలన అందించిన నాయకుని విగ్రహాలను విధ్వంసం చేయడం, శిలాఫలకాలను పగులగొట్టడం టీడీపీ విషసంస్కృతికి నిదర్శనం అన్నారు. ఇటువంటి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇప్పటికైనా ఈ విధ్వంసకర చర్యలకు చరమగీతం పాడాలని హితవు పలికారు. విధ్వంస కాండను ఆపాలని రాష్ట్రాభివృద్ధిపై దృష్టి సారించాలని టీడీపీ నాయకులను కోరారు. మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పాలనలో కులమతాలకు, రాజకీయాలకు అతీతంగా అర్హులైన అందరికి సంక్షేమ పథకాలను అందించారని పాదర్శక పాలను ప్రజల ముంగిటికి చేర్చారన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును తాము స్వాగతిస్తున్నామని, ప్రభుత్వాలు, అధికారాలు శాశ్వతం కాదని, ప్రజలకు మంచి చేయడమే ప్రధానమన్నారు. రాష్ట్రంలో టీడీపీ నాయకులు చేస్తున్న విధ్వంసకర సంస్కృతికి మంచిదికాదని,ఈ కక్ష సాధింపు చర్యలు ఇకనైనా మానుకోవాలని పేర్కొన్నారు. వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు సేవలందించేందుకు అడుగులు వేయాలని, అభివృద్ధిని స్వాగతించాలని కోరారు.

## ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలి

- ఎమ్మెల్యే అమరనాథరెడ్డి సూచన



**పలమనేరు జూలై 08,(పెన్ పవర్):**ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని పలమనేరు ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి పేర్కొన్నారు. పలమనేరు నియోజకవర్గం పెద్దపంజాణి మండలంలోని కెలవాతి గ్రామంలో మండల ముఖ్య నాయకులతో ఆయన సోమవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికలలో బూత్ వారీగా జరిగిన పోలింగ్ సరళిని ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రజలు మనపై ఎంతో నమ్మకం, విశ్వాసంతో మంచి విజయాన్ని అందించారని వారి నమ్మకాన్ని నిలబెట్టేలా నాయకుల పని తీరు కనబరచాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందేలా చూడాలన్నారు. గత ప్రభుత్వంలో చేపట్టిన విధంగా కక్షపూరిత రాజకీయాలకు తావు లేని విధంగా పనిచేస్తూ పార్టీలకు అతీతంగా పేదలకు మంచి చేసేలా నాయకులు హుందా రాజకీయాలు చేయాలని కోరారు. ఎన్నికలకు ముందు ఇంటింటికి తీసుకెళ్లిన సూపర్ సిక్స్ పథకాల అర్హులకు ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ పథకాలు ప్రభుత్వం నుంచి అందేలా చొరవ చూపాలన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ విజయభాస్కర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఆనంద్, ప్రధాన కార్యదర్శి చలపతి,నాయకులు చెంగారెడ్డి,సుధాకర్ రెడ్డి,రోజాక్రిష్ణరెడ్డి, నాగరాజురెడ్డి,రాజా రెడ్డి, కృష్ణారెడ్డి, మురహరి రెడ్డి, మురళి,ముబారక్, గణేష్,సుబ్రహ్మణ్యం తదితరులు ఉన్నారు.

## సంతజూటూరు గ్రామంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన వైసిపి నాయకులు




**బండి ఆత్మకూరు, పెన్ పవర్, జూలై 08:** బండి ఆత్మకూరు మండలం సంతజూటూరు గ్రామంలో దివంగత నేత రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించి తమ ప్రేమాభిమానాలను చాటుకున్నారు వైసిపి నాయకులు భూమా రఘునాథరెడ్డి, ఉమ్మడి శ్రీనివాసరెడ్డి, దూదేకుల మౌలాలి,సుధాకర్ బుసిరెడ్డి పుల్లారెడ్డి, ఖాదర్ వలీ, కార్యకర్తలు దూదేకుల అజారుద్దీన్, సుధాకర్ , రామచంద్రారెడ్డి, మురళి గౌడ్ , బూజునూరు యంగన్న, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## స్కిమ్ వర్కర్ల సమస్యలను పరిష్కరించి, రాజకీయ వేదింపులను అరికట్టాలి- సి.ఐ.టి.యు






**పెన్ పవర్, నంద్యాల,జులై 08:**రాష్ట్రంలో ఇటీవల అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం స్కీమ్ వర్కర్ల సమస్యలపై దృష్టి సారించాలని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని పిఎఫ్ ఈఎస్ఐ రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యాలు కల్పించాలని రాజకీయ వేధింపులను అరికట్టాలని కోరుతూ, సెంట్రల్ వేర్హౌస్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న హమాలీ కార్మికుల కు పని కల్పించేలా చర్యలు చేపట్టాలని గోపవరం గోడౌన్ కు బియ్యం తరలింపును ఆపి సెంట్రల్ వేర్ హౌస్ లోనే నిల్వ ఉంచేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని నంద్యాల ఎమ్మెల్యే , న్యాయ శాఖ , మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజనం, వివోఏ, ఫీల్డ్ అసిస్టెంట్లు, సెంట్రల్ వేర్ హౌస్ కార్మికులంతా కలిసి సమస్యలను విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు వి. యేసురత్నం, ఏ నాగరాజు జిల్లా ఉపాధ్యక్షులు తోట.మద్దులు, కే. మహమ్మద్ గౌస్, జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, వి ఒ ఏ రాష్ట్ర కోశాధికారి తిరుపతయ్య , అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం నిర్మలమ్మ, ఆశ వర్కర్స్ యూనియన్ అర్బన్ అధ్యక్షురాలు శివమ్మ లతోపాటు ఆయా రంగాల జిల్లా నాయకురాళ్ళు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.